# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

గురువారం
8.10.2026

డెయిలీ.కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి





## రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు

రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజీ
సమాచారాన్ని పంపడానికి

## ఆహ్వానం

8074124190
9618616110



జనోదయ

ఒంటరిగా గెలవలేక.. తెలంగాణపై ఎందుకు ఏడుపు?

పవన్ వ్యాఖ్యలపై శ్రీనివాస్ గౌడ్ తీవ్ర విమర్శలు

మతిలేని మాటలపై మండిపాటు

సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి సంపాదకత్వం,సారథ్యంలో వస్తోన్న నిఖార్సయిన ప్రింటింగ్ పత్రిక

8074124190
9618616110

చదవండి.. చదివించండి

తెలుగు దినపత్రిక

అవసరమైన వార్తలు
అర్థవంతమైన విశ్లేషణలు
అర్థమయ్యే సంపాదకీయాలు
అన్నివర్గాల అంతరంగాలు

janodaya
జనోదయ

## మానసాని కృష్ణా రెడ్డి

## వాస్తవం,జనోదయ

### తెలుగు దినపత్రికల ప్రధాన సంపాదకులు



వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

2025-11-17
https://www.vasthavam.com/

రేవంత్‌కు వేమూరి డప్పు

- జూబ్లీహిల్స్ గెలుపు క్రెడిట్ మొత్తం సీఎం ఖాతాలో
- బీఆర్ఎస్ ఓటమిలో చంద్రబాబు పాత్ర అంట
- సీఎం రేవంత్ సార్..రాధాకృష్ణ భజనతో భద్రం
- నిజాలు కప్పిపుచ్చుడు..ఆకాశానికెత్తుడే
- 365 రోజులు బాబు భజన..జగన్ ద్వేషం
- ఇదే వేమూరి వారి నిఖార్సయిన జర్నలిజం

గెలుపు క్రెడిట్ నవీన్‌దే

కె.ఆర్ ఉన్నమాట

7

Manasani Krishna Reddy

# మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని సేవా జ్యోతి యాత్ర

**అంబేద్కర్ సర్కిల్ నుంచి పోచమ్మ గుడి వరకు**

**కొనసాగిన సేవా జ్యోతి యాత్ర**

**వాస్తవం : భూపాలపల్లి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా భూపాలపల్లిలో సేవా జ్యోతి యాత్రను ఘనంగా నిర్వహించారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఏడునూతుల నిషీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎంపీ వెంకటేష్ నేత, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి పాల్గొన్నారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ తెరపై ప్రధాని మోదీ ప్రసంగాన్ని నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ నుంచి పోచమ్మ గుడి వరకు సేవా జ్యోతి యాత్ర నిర్వహించి,అంబేద్కర్ సర్కిల్ వద్ద వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ నేత మాట్లాడుతూ మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ దేశ ప్రజలకు గర్వకారణమన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా మోదీ ముందుకు సాగుతున్నారని తెలిపారు.కీర్తి రెడ్డి మాట్లాడుతూ సేవా సంకల్ప్ అభియాన్ ద్వారా ప్రజల్లో సేవా భావాన్ని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం మోదీ తీసుకుంటున్న నిర్ణయాలు దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షులు,మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కళ్ళకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రంగాచారి నియామకం

**వాస్తవం : మనోహరాబాద్**

మనోహరాబాద్ మండలంలోని కళ్లకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీకి నూతన అధ్యక్షుడిగా జోన్నోజీ రంగాచారిని నియమించారు.ఈ మేరకు బుధవారం మనోహరాబాద్ మండల కేంద్రంలోని శుభం గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి,పీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ రావులు హాజరై రంగాచారికి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నూతన అధ్యక్షుడు కీలకంగా పనిచేయాలని సూచించారు.పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలను తెలుసుకుని,వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.చిట్కుల మహిపాల్ రెడ్డి ఉమ్మడి మండలాల నాయకుల సమక్షంలో రంగాచారికి నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రంగాచారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తల సహకారంతో కాళ్లకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు.గ్రామంలోని ప్రజల సమస్యలను పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళ్ళకల్ సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్,మండల మైనారిటీ అధ్యక్షులు,సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తాడేప మహేందర్,మనోహరాబాద్ మండల ఎస్సీ సెల్ చైర్మన్ మేడ్చల్ రామస్వామి,ఉమ్మడి మండలాల సర్పంచులు,ఉప సర్పంచ్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి

**రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి**

**వాస్తవం : మనోహరాబాద్**

కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్టం చేసేందుకు మనోహరాబాద్, తూప్రాన్ మండలాల గ్రామ,మండల కమిటీలను ఏర్పాటు చేశారు.పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆదేశాల మేరకు మనోహరాబాద్ మండల కేంద్రంలోని శుభం గార్డెన్‌లో బుధవారం ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రతి గ్రామంలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయాలన్నారు.గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ నాయకులు,కార్యకర్తలకు సూచించారు.గ్రామ,మండల కమిటీల ద్వారా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని,కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని నాయకులు పేర్కొన్నారు.పార్టీకి కార్యకర్తలే బలమని,ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో,సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల నరసింహ,మండల మైనార్టీ అధ్యక్షులు జావేద్ పాషా,కళ్ళకల్ సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు తాడిప మహేందర్,మండల ఎస్సీ సెల్ చైర్మన్ మేడ్చల్ రామస్వామి, ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ,మండల కమిటీల సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.





# సీసీ కెమెరాలతో నిఘా కవచం గ్రామాలు సురక్షితం

**ప్రజల భాగస్వామ్యంతో 27 కెమెరాల ఏర్పాటు**

**వాస్తవం : ముధోల్**

గ్రామ భద్రతకు సాంకేతిక నిఘాను జోడిస్తూ నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ చేపట్టిన చర్యలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ముథోల్ మండలంలోని చింతకుంట, వెంకటాపూర్ గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో మొత్తం 27 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో ఆయా గ్రామాలు నిఘా కవచంలోకి వచ్చాయి. చింతకుంటలో ఏర్పాటు చేసిన 20 సీసీ కెమెరాలను ఎస్పీ బుధవారం ప్రారంభించగా, వెంకటాపూర్‌లో మరో ఏడు కెమెరాలను ఏర్పాటు చేశారు.చింతకుంటలోని ముఖ్య కూడళ్లు,ప్రధాన రహదారులు, గ్రామ ప్రవేశ--నిష్క్రమణ మార్గాలపై కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగనుంది.అనుమానాస్పద వ్యక్తులు,వాహనాల కదలికలను గుర్తించడంతో పాటు దొంగతనాలు, ప్రమాదాలు, ఇతర నేర ఘటనలు జరిగినప్పుడు దర్యాప్తునకు సీసీ కెమెరాల దృశ్యాలు కీలక ఆధారాలుగా ఉపయోగపడనున్నాయి.ప్రజల భాగస్వామ్యానికి ఎస్పీ అభినందన...గ్రామ భద్రత ప్రజలందరి సమిష్టి బాధ్యత అని ఎస్పీ డా.జి.జానకి షర్మిల అన్నారు.'ప్రజల సహకారం పోలీసుల సమన్వయం సురక్షిత గ్రామం' లక్ష్యంతో ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. చింతకుంటలో 20, వెంకటాపూర్‌లో ఏడు సీసీ కెమెరాలను ప్రజల సౌజన్యంతో ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఈ కార్యక్రమం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇతర గ్రామాల ప్రజలు కూడా ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, నేరాల నియంత్రణతో పాటు సురక్షిత గ్రామాల నిర్మాణానికి పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, సీఐ దీపక్, ఎస్ఐ ప్రదీప్, ఎస్ఐ పెర్సిస్, సర్పంచులు అరిఫొద్దీన్, శ్రావణి గంగాశేకర్, లక్ష్మీ గంగాధర్, వీడీసీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ముదిగుంటలో వన్యప్రాణి సంరక్షణపై అవగాహన

**వాస్తవం : జైపూర్**

అక్టోబర్ 7 జాతీయ వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల సందర్భంగా ప్రకృతి మిత్ర తెలంగాణ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ముదిగుంట అటవీ ప్రాంతంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి మిత్ర వ్యవస్థాపకులు గుండేటి యోగేశ్వర్, తహసీల్దార్ వనజా రెడ్డి, ఫ్రీణూ శ్రీపతి బాపూరావు, ఫారెస్ట్ అధికారులు అజహర్, సంతోష్ కుమార్ పాల్గొని అడవులతోనే మానవ మనుగడ ఉందని, రాజ్యాంగం 51ఎ(గ్ర) ప్రకారం ప్రకృతిని కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.ఎల్-నినో వంటి వాతావరణ మార్పులకు అడవుల నరికివేత, వేట, ప్లాస్టిక్ వాడకమే కారణమని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించాలని పిలుపునిచ్చారు.సర్పంచ్ ఆకుల రవికుమార్ మాట్లాడుతూ ముదిగుంట, మిట్టపల్లి, కాన్కూర్ గ్రామాల్లో ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తా మన్నారు.అనంతరం ప్రకృతి సిద్ధ వ స్తువుల ప్రదర్శన,అటవీ విహారం, ప్ర తిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. క వి గోపగాని రవీందర్, సర్పంచులు, ఫారెస్ట్ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఎండిన వరి పంటలపై

# మోరిల్ శ్రీనివాస్ ఆవేదన

**రైతుల బాధలను మాజీ మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లిన**

**ప్రముఖ వ్యాపారవేత్త మోరిల్ శ్రీనివాస్ రావ్**



**వాస్తవం : బాన్సువాడ**

బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని వర్ని మండలం సిద్దాపూర్ గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను ప్రముఖ వ్యాపారవేత్త మోరిల్ శ్రీనివాస్ రావ్ రెండు రోజుల క్రితం పరిశీలించారు. నీటి కొరతతో పంటలు ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోయిన రైతుల పరిస్థితిని ఆయన స్వయంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు తమ పంటల పరిస్థితి, సాగునీటి సమస్యలు, పెట్టుబడులు నష్టపోయిన తీరును మోరిల్ శ్రీనివాస్ రావ్‌కు వివరించారు.రైతుల ఆవేదనను ప్రత్యక్షంగా తెలుసుకున్న ఆయన,వారి సమస్యలను మాజీ మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లారు.రైతులకు అండగా నిలిచి, ఎండిపోయిన పంటల నష్టంపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేలా సమస్యనుముందుకు తీసుకెళ్లాలని కోరారు. రైతుల కష్టాలను ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో మోరిల్ శ్రీనివాస్ రావ్ చొరవ చూపడంపై స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# ముప్పిరెడ్డిపల్లి అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలి



**డ్రైనేజీ,సీసీ రోడ్డు నిర్మాణానికి వినతి**

**సర్పంచ్ కందాల రాజనర్సింహా**

**వాస్తవం : మనోహరాబాద్**

మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ గ్రామ పాలకవర్గ సభ్యులు ప్రజాప్రతినిధులను కలిసి బుధవారం వినతిపత్రం సమర్పించారు.ముప్పిరెడ్డిపల్లి నుంచి మజీద్ పల్లి వెళ్లే ప్రధాన దారిలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరారు.అలాగే గ్రామంలోని దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు సర్పంచ్ కందాల రాజనర్సింహా ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గ సభ్యులు ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రం అందజేశారు.గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను త్వరితగతిన చేపట్టి ప్రజలకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు.డ్రైనేజీ నిర్మాణం,సీసీ రోడ్డు పనులు పూర్తయితే గ్రామ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని వారు తెలిపారు.ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సత్యనారాయణ,నర్సింహ,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**వాస్తవం : తంగళ్ళపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగాలపల్లి మండలంలోని నేరాళ్ల,చిన్నలింగపూర్ గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డులను స్థానిక సర్పంచ్‌లతో కలిసి పంపిణీ చేసినమండల కాంగ్రెస్ అధ్యక్షులు మునిగేల రాజు.స్థానిక సర్పంచులతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా మునిగేల రాజు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందించే సన్న బియ్యం, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ నేరెళ్ల లక్ష్మణ్,చిన్నలింగపూర్ సర్పంచ్ శ్యాగ విజయ- దేవేందర్,మాజీ ఎంపిటిసి బైరనేని రాము,యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎడ్ల తిరుపతి,లక్ష్మణ్, నారాయణ,శంకర్, ఆనంద్,రవీందర్, వినీష్ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు వార్డు సభ్యులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వాస్తవం



### కాంగ్రెస్ పార్టీ మనోహరాబాద్ మండల

# జనరల్ సెక్రటరీగా నరేందర్ రెడ్డి

**వాస్తవం : మనోహరాబాద్**

కాంగ్రెస్ పార్టీ మనోహరాబాద్ మండల జనరల్ సెక్రటరీగా నరేందర్ రెడ్డి నియమితులయ్యారు.ఇందులో భాగంగా మనోహరాబాద్ మండలంలోని శుభం గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నరేందర్ రెడ్డికి అధికారికంగా నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు,ముఖ్య కార్యకర్తలు నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సత్కరించారు.పార్టీ అధిష్ఠానం తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ,మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని నాయకులు సూచించారు.మండలంలోని గ్రామాల్లో పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ,కాంగ్రెస్ పార్టీ విధానాలు మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు.రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని సూచించారు.తనను మండల జనరల్ సెక్రటరీగా నియమించిన పార్టీ నాయకత్వానికి నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.పార్టీ నాయకులు,కార్యకర్తల సహకారంతో మనోహరాబాద్ మండలంలో



కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల నరసింహ,సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్,మండల మైనారిటీ అధ్యక్షులు సొసైటీ డైరెక్టర్ జావిద్ పాష,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు జోన్నోజి రంగాచారి,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు తాడేపు మహేందర్,మండల ఎస్సీ సెల్ చైర్మన్ మేడ్చల్ రామస్వామి,నాయకులు వెంకటేష్,చంద్రయ్య,పెంటయ్య,మండల ముఖ్య కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# గ్రామాలలో కరువును ఎదుర్కోవడానికి ఉపాధి పనులు

### జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బాలరాజు

**వాస్తవం : అందోల్**





ప్రభుత్వం ఎల్ నీ నో ప్రభావాన్ని ఎదుర్కోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకుందని దీనికోసం ఉపాధి పనులలో వందరోజులపని కల్పిస్తుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బాలరాజు అన్నారు.ఆందోల్ మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఎంఎ పీ మీటింగ్ హాల్లో వి బి జి రాంజీ పథకం పైన సంబంధిత శాఖ అధికారులకు సంగారెడ్డి జిల్లా అదనపు గ్రామీణాభివృది అధికారి శ్రీ బాలరాజు సమావేశం ఏర్పాటు చేశారు. ఎల్నినో ప్రభావం చేత ఏర్పడిన కరువు ను ఎదుర్కొన డానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు చేపట్టవలసిన పనుల గురించి తెలియజేశారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి పనులకు వచ్చేవిధంగా చూస్తూ కనీసం గ్రామానికి 100 మందికి తగ్గకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనికి వచ్చే వారికి కొత్త జాబ్ కార్డ్ వెంటనే మంజూరి చేయాలని తెలియజేశారుప్రతి ఇంటికి ఇంకుడు గుంత (మ్యాజిక్ సోక్ పిట్) నిర్మాణం మరియు ప్రతి రైతు పంటకుంట (ఫారం పాండ్స్) నిర్మాణం మరియు ప్రతి గ్రామంలో నీటి కుంట (ఊటకుంట) నిర్మాణం చేసుకోవాలని తెలియచేశారు పైన తెల్పబడిన పనులు త్వరిత గతిన గుర్తించి వెంటనే పరిపాలన అనుమతులు తీసుకోనీ వెంటనే పనులు వెంటనే చేపట్టాలని మండల స్థాయి అధికారులకు తెలియ చేశారు.అదేవిధంగా తలెల్మ గ్రామ పంచాయతీలో చేపట్టిన ఫారం పాండ్ (పంట కుంట) నిర్మాణం పనులను జిల్లా గ్రామీణాభివృది అదనపు అధికారి శ్రీ గోల బాలరాజు మరియు గ్రామీణాభివృది సహాయ అధివృధి అధికారి శ్రీమతి మధులత మేడం గారి తో కలిసి పరిశీలించారు .మిగిలిన పనులకు వెంటనే పూర్తి చేయాలని టెక్నికల్ అసిస్టెంట్ మొగులయ్య, ఫీల్డ్ అసిటెంట్ శివయ్య గార్లకు తెలియ చేశారు.మండల పరిషత్తు కార్యాలయంలో మీటింగ్ లో మండల అధివృధి అధికారి కే రాజేష్ కుమార్, ,మండల పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డి , బి బి జి రాంజీ పథకం అదనపు కార్యక్రమ అధికారి శ్రీమతి ఎస్ అర్చన,ఇంజినీర్ కన్సల్టెంట్ ఉదయ్ కుమార్ ,టెక్నికల్ అసిటెంట్స్ లక్ష్మారెడ్డి,ప్రశాంత్, మొగులయ్య,మరియు అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిటెంట్స్‌లు పాల్గొన్నారు.

### భేల్ స్థల వివాదం పై న్యాయం చేయాలని

# స్నేహ సొసైటీ సభ్యులు విజ్ఞప్తి

**వాస్తవం : సంగారెడ్డి**





రామచంద్రపురం మండలం బీహెచ్ఈఎల్ లో సుమారు 40 ఏళ్లపాటు పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగులు 'స్నేహ సొసైటీ'గా ఏర్పాటు చేశారు. గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 55 ప్రకారం సొసైటీలోని 49 మంది సభ్యులకు భూమి కేటాయించారు. అనంతరం టిఎస్ఐఐసి వద్ద నుండి ఎకరాకు ?90 లక్షల చొప్పున, మొత్తం 3.45 కోట్లు చెల్లించి అధికారికంగా సేల్ డీడ్ కూడా పొందారు. సర్వే ప్రక్రియలో భేల్ యాజమాన్యం నుంచి పూర్తి సహకారం లభించకపోవడంతో సభ్యులు హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు సంగారెడ్డి డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో సర్వే, పంచనామా నిర్వహించి హద్దులు నిర్ధారించారు. ఆ సర్వే ఆధారంగా ఇంజక్షన్ ఆర్డర్ పొందిన స్నేహ సొసైటీ సభ్యులు, దాదాపు ?20 లక్షల వ్యయంతో తమ స్థలానికి కాంపౌండ్ వాల్ నిర్మించుకున్నారు.తీరా గోడ నిర్మించిన కొద్ది రోజులకే భేల్ ఎస్టేట్ అధికారి వెంకటేశం తమ సిబ్బందితో వచ్చి కాంపౌండ్ వాల్‌ను అక్రమంగా కూల్చివేశారని సొసైటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. బీహెచ్ఈఎల్ స్థలంలో తాము ఒక్క గజం కూడా ఆక్రమించలేదని, సేల్ డీడ్,జీవో,ఏడి సర్వే ప్రకారం తమకు కేటాయించిన 3 ఎకరాల 31 గుంటల స్థలంలోనే ఉన్నామని స్పష్టం చేశారు.70 ఏళ్లు పైబడిన తమపై అధికారుల దౌర్జన్యం తగదని,కేసు కోర్టు పరిధిలో ఉన్నందున తుది తీర్పు వచ్చే వరకు ఎవరూ జోక్యం చేసుకోకుండా చూసి, చట్టబద్ధంగా ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం మరియు బిహెచ్ఇఎల్ యాజమాన్యాన్ని రిటైర్డ్ ఉద్యోగులు వేడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో సాయిలు, లక్ష్మీనారాయణ, నారాయణరెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, నరసయ్య, రామచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

# చర్లలో పోషణ్ మాసోత్సవాలు

### వంటల పోటీలు, సామూహిక శ్రీమంతాలు

**చర్ల : వాస్తవం**



9వ పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ చర్ల ఆధ్వర్యంలో మండలంలో రెండు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.పూజారిగూడెంలో సంయుక్త శ్రీమంతాలు: చర్ల సెక్టార్ పరిధిలోని పూజారిగూడెం అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ స్థాయి సంయుక్త శ్రీమంతాల కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా సీడీపీఓ కే.రేవతి హాజరై, గర్భిణీలు తీసుకోవాల్సిన పోషకాహారం, తల్లీబిడ్డలకు కీలకమైన తొలి 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించారు.బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రిపాలు ఇవ్వాలని,ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు,ఆ తర్వాత రెండేళ్ల వరకు అదనపు ఆహారంతో పాటు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ టి.ఆదిలక్ష్మి,పోషణ్ కో-ఆర్డినేటర్ పి.నాగరాజు,సర్పంచులు సామ్రాజ్యం,నాగలక్ష్మి,ఏఎన్ఎం లలిత,ఆశాలు రాధిక,వెంకటలక్ష్మి పాల్గొన్నారు.చెన్నాపురంలో వంటల పోటీలు:ఆంజనేయపురం సెక్టార్ చెన్నాపురం అంగన్వాడీ కేంద్రంలో మహిళలకు వంటల పోటీలు నిర్వహించారు. మహిళలు దూబె కూర,ఆకుకూరలు,దుంపలు,దంపుడు బియ్యం,చిరుధాన్యాల అన్నం,కాల్చిన చేపలు, కాకరాకు అన్నం, చిరుధాన్యాల పాయసం వంటి సంప్రదాయ పౌష్టిక వంటకాలను ప్రదర్శించారు.ప్రథమ బహుమతి మడవి మంగే, ద్వితీయ మడకం దేవి, తృతీయ కుంజం లక్ష్మి గెలుచుకున్నారు. వండిన పదార్థాల్లోని పోషక విలువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బంధ స్వరూపరాణి, టీచర్లు సోడి చంద్రావతి, త్రివేణి, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### వైవిధ్యీకరణ పంటలపై

# రైతులు దృష్టి సారించాలి



**వాస్తవం : ముధోల్**

ఎల్‌నినో పరిస్థితుల కారణంగా నేలలో నీటి వనరులు తగ్గిపోతున్న నేపథ్యంలో రైతులు పంటల వైవిధ్యీ కరణపై దృష్టి సాధించాలని ముధోల్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త ఆకుల దినేష్ అన్నారు. బుధవారం మండలంలోని బోరిగాం గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వ ర్యంలో రైతులకు పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ ని నో దృష్ట్యా నీటి లభ్యతను ఉంచుకుని తక్కువ నీటితో రబీ లో ఆరు తడి పంటల ఎంపిక, యజమాన్య పద్ధతుల పై రైతులకు తెలియజే శారు.కంది పంటలు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై వివరించారు.ముఖ్యంగా పొద్దుతిరుగుడు,జొన్న,సజ్జలు,వివిధ పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు. సోయాబీన్ డి.ఎస్. బి-34 విత్తనాల నిల్వ, నాణ్యత పరిరక్షణ పై రైతులకు పలు సూచనలు చేశా రు. పంటల తెగుళ్ల నివారణకు ట్రైకోడెర్మా విత్తన శుద్ధి వినియోగం గురించి తెలియజేశారు.విత్తనా లను సరైన పద్ధతిలో నిల్వ చేయ డం ద్వారా వాటి నాణ్యతను కాపా డుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికా రి రచన,ఏఈవోలు,రైతులు,పాల్గొన్నారు.

### మనస్తాపంతో ఉరివేసుకున్న

# యువకుడు చికిత్స పొందుతూ కన్నుమూత

**వాస్తవం : మనోహరాబాద్**



గత రెండేళ్లుగా భార్య కాపురానికి రావట్లేదన్న దిగులుతో ఉరివేసుకున్న ఓ వ్యక్తి ఆస్ప త్రిలో ప్రాణాలు విడిచాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మనోహరాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన చింతల వెంకటేష్ (32) దంపతుల మధ్య విభేదాల కారణంగా భార్య గత రెండేళ్లుగా అతనికి దూరంగా ఉంటోంది.దీంతో తీవ్ర మనోవేదనకు లోనైన వెంకటేష్,ఈ నెల 30న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించాడు.గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అత డిని ఆస్పత్రికి తరలించగా,చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

### మల్కాపేట రిజర్వాయర్ నుంచి

# 9వ ప్యాకేజీ నీటి విడుదల





**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రైతుల పొలాల్లో నీటి కొరత ఏర్పడి పంటలు నష్టపోయే పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో మల్కాపేట రిజర్వాయర్ నుంచి 9వ ప్యాకేజీ ద్వారా నీటిని బుధవారం విడుదల చేశారు.వేములవాడ నియోజకవర్గ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని నీటి విడుదలకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.మల్కాపేట రిజర్వాయర్ నుంచి విడుదలైన నీటితో అక్కపల్లి,బొప్పాపూర్,గొల్లపల్లి, ఎల్లారెడ్డిపేట,నారాయణపూర్,రాజన్నపేట తదితర గ్రామాలకు చెందిన రైతులకు ప్రయోజనం కలుగుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.రైతుల పంటలకు సాగునీరు అందేలా కృషి చేసిన రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులకు మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

### సిరిసిల్లలో ఘనంగా

# "వికసిత్ భారత్ సంకల్ప సభ సేవా జ్యోతి యాత్ర



**వాస్తవం : సిరిసిల్ల**

సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని, గుజరాత్ ముఖ్యమంత్రిగా 2001 అక్టోబర్ 7న బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి కొనసాగుతున్న 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న "సేవా సంకల్ప్ అభియాన్"లో భాగంగా బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో బుధవారం సిరిసిల్ల లో "వికసిత్ భారత్ సంకల్ప సభ సేవా జ్యోతి యాత్ర" కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద అమరవీరుల స్థూపం సమీపంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని రెడ్డబోయిన గోపి, ముఖ్య అతిథి మాజీ మంత్రి పెద్దిరెడ్డి, జిల్లా ఇంఛార్జి గంగాడి మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు.అనంతరం "సేవా జ్యోతి యాత్ర"ను ప్రారంభించారు. రథంపై జ్యోతిని వెలిగించగా, చేనేత కళాకారుడు వెల్ది హరి ప్రసాద్ కాగడాను వెలిగించి ముఖ్య అతిథి పెద్దిరెడ్డి కి అందజేశారు. అనంతరం పాత బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా గాంధీ చౌక్ వరకు బీజేపీ జెండాలు చేతబట్టి నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలివెళ్లారు.

వాస్తవం



# నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలి

## డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)

**వాస్తవం : రామగిరి**

నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.వారు బుధవారం సింగరేణి రామగుండం-3 ఏరియా లోనీ ఓసిపి-1,ఓసిపి-2 ఉపరితల గనులను సందర్శించి,నడుస్తున్న పనులను పరిశీలించారు.వారికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు స్వాగతం పలికారు.అనంతరం ఆర్జి త్రీ ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఏపీఏ జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో పాటు ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించి బొగ్గు ఉత్పత్తి,ఉత్పాదక,రవాణా,జిడికె-10 గని పనుల పురోగతి,మొదలగు అంశాలపై చర్చించారు.తదుపరి ఓసిపి-1,ఓసిపి-2 ఉపరితల గనులను సందర్శించారు.జీడీకే - 10 వ గని వద్ద నడుస్తున్న విస్తరణ పనులను,యంత్రాల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన ఓ.బి, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో సాధించాలని,అందుకు కావలసిన చర్యలను,ప్రణాళికను రూపొందించుకోవాలని,బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెం



పొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని,భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని పలు సలహాలు,సూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో ఎస్వోటు జియంలు యం.రామ్మోహన్,బండి సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి ఫ్యాటింగ్,జె. రాజశేఖర్,ప్రాజెక్ట్ ఇంజినీర్లు జ్ఞాన సంబంధం, ప్రకాష్,విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ,అఫ్సర్ పాషా, కె.ఐలయ్య,మేనేజర్లు రావుల పాపయ్య, భరత్ కుమార్,లతో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో ఉండాలి మెరుగైన వైద్యం అందించాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**హనుమాజీపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ**

**వాస్తవం : వేములవాడ**

వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ మండలం హనుమాజీపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి రోజు ఓపీకి ఎంత మంది వస్తారని వైద్య సిబ్బందిని ఆరా తీశారు.ఆరోగ్య కేంద్రంలో ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఇమ్యూనైజేషన్ గది, ఇన్ పేషెంట్ గదులు, ఇతర గదులు, ఫార్మసీ, ఆసుపత్రి ఆవరణలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ....ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఏఎన్ఎంలతో మాట్లాడి క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, ఏ.ఎన్.సీ రిజిస్ట్రేషన్లు, గర్భిణుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేలా కృషి చేయాలని సూచించారు.ఎన్ సీ డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.దీని ద్వారా ముందు గానే వ్యాధి లక్షణాలను గుర్తించి, అవసరమైన చికిత్స అం



దించడానికి ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు,పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు.ప్రసవాల సంఖ్యపై ఆరా తీశారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు.ఆసుపత్రి ఆవరణం,పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# మోదీ 25 ఏళ్ల ప్రజాసేవకు గుర్తుగా మొక్కల పెంపకం

## "సేవా మేరా యోగ్‌దాన్" కార్యక్రమంలో భాగంగా

## రామగుండంలో బీజేపీ నేతల మొక్కలు నాటకం

**వాస్తవం : గోదావరిఖని**

రామగుండం: భారత ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా ప్రధానమంత్రిగా ప్రజా జీవితంలో 25 ఏళ్ల పరిపాలన సేవలను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు రామగుండం నియోజకవర్గంలో "సేవా మేరా యోగ్‌దాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు.భాజపా రాష్ట్ర నాయకురాలు సొమారపు లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లుగా అందిస్తున్న సేవలను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సేవా మేరా యోగ్‌దాన్" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పేర్కొన్నారు మొక్కల పెంపకం కేవలం కార్యక్రమానికే పరిమితం కాకుండా నిరంతర బాధ్యతగా కొనసాగాలని సూచించారు.ఈ



కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు మాతంగి రేణుక మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్ కొండపర్తి సంజీవ్ చిలుక శంకర్ అరిగెల శ్రావణ్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సెంటినరీ కాలనీ జోన్ -2లో

# కార్మికుల తాగునీటి కష్టాలకు చెక్

## సర్పంచ్ చిందం మహేష్ ఆధ్వర్యంలో నూతన బోరువెల్ ఏర్పాటు

**వాస్తవం : రామగిరి**

రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని సెంటినరీ కాలనీ,సింగరేణి జోన్-2 క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న సింగరేణి కార్మికులకు సర్పంచ్ చిందం మహేష్ తీపికబురు అందించారు. దేశానికి వెలుగులు పంచే కార్మికులు తమ క్వార్టర్స్ పరిధిలో గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి ఎద్దడిని గమనించిన ఆయన, తక్షణమే స్పందించి నూతన బోరును విజయవంతంగా వేయించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు.సింగరేణి చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా కార్మికుల పక్షాన నిలిచిన పన్నూరు సర్పంచ్ చిందం మహేష్ పనిచేస్తున్న తీరును పలువురు ప్రశంసిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏమాత్రం విస్మరించకుండా, సింగరేణి కార్మికుల సంక్షేమం, వారికి మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ఆయన అడుగులు వేస్తున్నారు.అభివృద్ధి పనుల్లో వార్డు సభ్యులను కలుపుకుపోతూ, నిరంతరం కార్మికుల పక్షాన నిలబడుతూ పన్నూరు గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఆయన చేస్తున్న కృషికి ఈ బోరువెల్ ఏర్పాటు ఒక నిదర్శనం అని కార్మిక లోకం హర్షం వ్యక్తం చేస్తోంది.?సర్పంచ్ చిందం మహేష్ మాటల్లో దేశానికి వెలుగులు పంచే సింగరేణి కార్మికులు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను. సింగరేణి జోన్-2 క్వార్టర్స్‌లో మా కార్మిక సోదరులు ఎదుర్కొంటున్న నీటి సమస్య నా దృష్టికి వచ్చిన వెంటనే, దానిని పరిష్కరిం



చాలని నిర్ణయించుకున్నాను.ఈ రోజు నూతన బోరు వేయించడం ద్వారా ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాం.ఇది కేవలం నా ఒక్కడి విజయం కాదు ప్రతి అడుగులో నాకు వెన్నంటి ఉండి సహకరిస్తున్న వార్డు సభ్యులందరి సమిష్టి కృషి,రాబోయే రోజుల్లో అందరి సహకారంతో ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండలం ఎంపీఓ సమ్మిరెడ్డి,కార్యదర్శి ప్రేమలత, ఉప సర్పంచ్ కావేటి మల్లేశ్వరి,వార్డ్ సభ్యులు తాండ్ర ప్రశాంత్,అరుణ, మున్ని,వైష్ణవి, సప్న,రమాదేవి,చేతి సుధాకర్, సలపాల సదానందం,తన్నీరు ప్రదీప్,కుంట విజయ్‌కుమార్, కలువల రఘుపతి,కార్మిక కుటుంబాలు,తదితరులు పాల్గొన్నారు.

# 5వ తరగతి విద్యార్థులపై బెత్తం దెబ్బలు టీచర్ సస్పెన్షన్

**చెన్నారావుపేట మండలం వాస్తవము**

వరంగల్ జిల్లా నెక్కొండ తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికలు)లో 5వ తరగతి విద్యార్థులను ఇంగ్లీష్ టీచర్ రజిని బెత్తంతో కొట్టినట్లు సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై కలెక్టర్ సత్యశారద సుమోటోగా స్పందించారు.ప్రాథమిక విచారణకు ఎంపీడీవోను నియమించగా, నివేదిక ఆధారంగా ఉపాధ్యాయురాలిని సస్పెండ్ చేశారు. విద్యార్థులపై వేధింపులు, శారీ రక దాడులను సహించబో మని, వారి భద్రతకు అత్యంత ప్రా ధాన్యం ఇస్తామని కలెక్టర్ స్ప ష్టం చేశారు.



# కోలాటం భజన బృందాలకు చీరల పంపిణీ

**ఎమ్మెల్సీ శంకర్ నాయక్**

**దాత: మోదుగు రజిత లింగారెడ్డి**



**వాస్తవం : మాడుగులపల్లి**

మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ చేతుల మీదుగా కోలాటం భజన బృందాలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది.ఈ చీరలను గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు మోదుగు రజిత లింగారెడ్డి భజన బృందానికి సొంత నిధులతో చీరలను కొనుగోలు చేసి అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు దామిడి గోపాలకృష్ణ రెడ్డి,పాములపాడు సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు వల్లోజు ప్రసాద్ మరియు కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘం అధ్యక్షురాలు సావిత్రమ్మ మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల

# సమన్వయ సమావేశం



**వాల్ పోస్టర్ల ఆవిష్కరణ ఈ నెల 26న రథోత్సవం**

**వాస్తవం: సిరిసిల్ల**

సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సమన్వయ సమావేశాన్ని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు ఈ నెల 17 నుంచి 27 వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల పోస్టర్లను బుధవారం అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులకు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, ఆలయ ఈఓ వెంకట మారుతి రావు,తహసీల్దార్ మహేష్,మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా,వికాస తరంగిణి సభ్యులు, సత్య సాయి సేవ సమితి సభ్యులు, దేవాలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు పై నుండి వెళ్లి మెదడు బయటపడి

# విద్యార్థి అక్కడికక్కడే మృతి




**వాస్తవం : నెక్కొండ మండలం**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పిట్టకాలుబోడు తండా గ్రామంలో విద్యోదయ హై స్కూల్ పాఠశాలకు చెందిన బస్సు విద్యార్థి పైనుంచి వెళ్లడంతో మెదడు బయటపడి విద్యార్థి అక్కడికక్కడే మృతి.

## 9 అడుగుల పొడవైన కొండచిలువను

## పాకాల అభయార్యంలో వదిలిపెట్టిన ఫారెస్ట్ అధికారు



**వాస్తవం : చెన్నారావుపేట**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో రైతు పెద్ది కృష్ణారెడ్డి పొలంలో కనిపించిన సుమారు 9 అడుగుల పొడవైన భారీ కొండచిలువ.కొండచిలువను పట్టుకుని పాఖాల అభయారణ్యంలో వదిలిపెట్టిన పెట్టిన ఫారెస్టు అధికారులు.

వాస్తవం



# ఓటు హక్కు పరిరక్షణ కోసం భారీ నిరసన ర్యాలీ

**పక్రియను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఇండియా కూటమి పార్టీల ఆందోళన**

**కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు**

**వాస్తవం : గోదావరిఖని**







గోదావరిఖని ఓటు హక్కు పరిరక్షణ కోసం, ప్రక్రియలో అర్హులైన ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చూడాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ టీపీసీసీ పిలుపు మేంకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, 54వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా ఆధ్వర్యంలో ఇండియా కూటమి లోని భాగస్వాములైన పార్టీలతో కలిసి బుధవారం గోదావరిఖని మెయిన్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరయ్యారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇండియా కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ నినాదాలు చేశారుర్యాలీ అనంతరం కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఓట్ల సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించే పరిస్థితులు తలెత్తకుండా ఎన్నికల సంఘం పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని డిమాండ్ చేశారూ×= ప్రక్రియలో పారదర్శకత పాటించాలని ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న మార్పులు తొలగింపులపై సమగ్రంగా విచారణ చేపట్టాలని కోరారు అర్హత ఉన్న ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని స్పష్టం చేశారు ఓటు హక్కు కేవలం ఎన్నికల్లో పాల్గొనే హక్కు మాత్రమే కాదని అది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారుఎన్నికల వ్యవస్థలో పారదర్శకత నిష్పక్షపాతత్వం జవాబుదారీతనం ఉండాలని ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి రాజకీయ జోక్యం అన్యాయం లేదా అర్హులైన ఓటర్లకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుఅర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తే ప్రజాస్వామ్య ప్రక్రియకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ప్రతి ఓటరుకు తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించాల్సిందేనని నాయకులు స్పష్టం చేశారు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారుఅలాగే ా×= ప్రక్రియపై తలెత్తుతున్న అనుమానాలు అభ్యంతరాలు మరియు ఓటర్ల హక్కుల పరిరక్షణ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ నెలకంటీ రాము నాయకులు కార్పొరేటర్లు ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీలైన సిపిఐ సిపిఐ (ఎం ఎల్)న్యూ డెమోక్రసీ ఐ ఎన్ టి సి మరియు గంగ పుత్ర, ముదిరాజ్ యాదవ్ విశ్వ బ్రాహ్మణ నాయి బ్రాహ్మణ మాల మాదిగ మైనారిటీ గౌడ మరియు మిగతా కుల సంఘాల నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇండియా కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఆర్థిక ఆధారిత రిజర్వేషన్లకు ప్రత్యేక చట్టం తేవాలి

**అన్ని వర్గాల పేదలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సమన్యాయం కల్పిచాలి.**

**ఓసి, జెఎసి రాష్ట్ర ,జాతీయ అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి.**

**చెన్నారావుపేట మండలం : వాస్తవం**



ఆర్థిక ఆధారిత రిజర్వేన్ల ఉద్యమానికి ఓసీ జేఏసీ మద్దతు. ఓసీ జేఏసీ రాష్ట్ర జాతీయ అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి, పోలాడి రామారావు కుల మత ప్రాతిపదికన అమలవుతున్న ప్రస్తుత రిజర్వేషన్ల స్థానంలో అన్ని సామాజిక వర్గాల్లోని పేదలకు ఆర్థిక స్థితి గతుల రిజర్వేషన్లు కల్పించాలని,ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం రూపందించాలని ఓసీ జేఏసీ రాష్ట్ర జాతీయ అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి, పోలాడి రామారావులు కోరారు.బుధవారం హన్మకొండ లో ఓసీ సమాఖ్య కార్యాలయం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బా శ్రీనివాస్ అధ్యక్షతన రాష్ట్ర, ఉమ్మడి జిల్లా నాయకుల తో నిర్వహించిన సమావేశం లో వారు మాట్లాడారు.ఏ సామాజిక వర్గానికి, మతానికి తాము వ్యతిరేకం కాదని కుల మతాలకతీతంగా అన్ని వర్గాల్లోని పేదలందరికి సమన్యాయం జరగాలన్నదే తమ ఉద్దేశమన్నారు.ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీ లోని రాజ్ ఘాట్ నుంచి సామాజిక ఉద్యమ కారుడు ప్రవీణ్ ఆరోరా ఆధ్వర్యంలో చేపట్టిన దేశ వ్యాప్త బస్సు యాత్రకు ఓసీ జేఏసీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు గోపు జైపాల్ రెడ్డి, పోలాడి రామారావు లు తెలిపారు. ఉద్యమానికి మద్దతుగా యాత్రలో తెలుగు రాష్ట్రాల్లోని ఓసీ ఐకాస ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ప్రస్తుత రిజర్వేషన్ల అమలులో క్రిమిలేయర్ విధానం లేకపోవడం వల్ల రిజర్వేషన్ల ప్రయోజనాలు ఇప్పటికే పొందిన కుటుంబాలకే అవి పునరావృతమవుతున్న నేపథ్యంలో అర్హులైన ఇతర పేదలకు అన్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.తమకు రిజర్వేషన్లలో అన్యాయం జరుగుతుందని మరింతగా విస్తరించాలనే డిమాండ్ల తోకొన్ని వర్గాల ఆందోళనలతో 50 శాతంకు పైగా రిజర్వేషన్లు కల్పించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయాన్నారు. దీని వల్ల ప్రతిభావంతులకు అవకాశాలు తగ్గే అవకాశం ఉందన్నారు.ఓసీ ల్లోని ఆర్థికంగా వెనుక బడిన వారికి కేంద్రం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ను కల్పించిన విధంగా అన్ని వర్గాల్లోని పేదలకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఆర్థిక స్థితి గతుల ఆధారంగా రిజర్వేషన్ల విధానాన్ని రూపొం దించాలని కోరారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం చట్ట బద్ద కమిషన్ ఏర్పాటు చేసి అన్ని వర్గాల ఆర్థిక స్థితి గతుల పై సమగ్ర అధ్యయనం చేయాలని వారు సూచించారు.అవసరమైతే రాజ్యాంగ సవరణ కై పార్లమెంట్ లో చర్చించి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.ఇదే సమావేశం లో ఇటీవల రవీంద్ర బారతిలో రాష్ట్ర లలిత కళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుక బడిన పేదల సంక్షేమానికి రాష్ట్ర ఓసి జేఏసీ ప్రధాన కార్యదర్శి దుబ్బా శ్రీనివాస్ చేస్తున్నా విశేష కృషికి గాను సమాజ సేవా సామ్రాట్ బిరుదు పొందిన సందర్భంగా ఓసి జేఏసీ రాష్ట్ర కమిటీ తరపున దుబ్బా శ్రీనివాస్ కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఈ సమావేశం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బా శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు అర్జుల కిషన్ రెడ్డి,నాయకులు నల్లా రాజి రెడ్డి, గంగిడి ప్రభాకర్ రెడ్డి, కోరళ్ల విద్యా సాగర్ రెడ్డి, భోంపెల్లి రంగారావు, కంది రవీందర్ రెడ్డి తదితరు రాష్ట్ర, ఉమ్మడి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# అమీన్ పూర్ ప్రభుత్వ విద్యారంగంలో సరికొత్త అధ్యాయం

**రూ.74.50 కోట్లతో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలల నిర్మాణానికి శంకుస్థాపన**

**పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే లక్ష్యం**

**పటాన్ చెరు ఎమ్మెల్యే జిఎంఆర్**

**వాస్తవం : అమీన్ పూర్**



పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఆధునిక వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పటాన్ చెరు నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని గండిగూడెం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రూ.25 కోట్ల అంచనా వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణం, సుల్తాన్పూర్‌లో ఒక ఎకరం 10 గుంటల విస్తీర్ణంలో రూ.49.50 కోట్ల అంచనా వ్యయంతో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలల నిర్మాణ పనులకు బుధవారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గంలోని 9 డివిజన్ల పరిధిలో రూ.364 కోట్లతో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలలు, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రారంభమైన పనులను వేగవంతంగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. కొత్తగా నిర్మించనున్న పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆధునిక మౌలిక వసతులు, అవసరమైన విద్యా సదుపాయాలతో పాటు నాణ్యమైన బోధన అందించేలా ఏర్పాట్లు చేయనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. తద్వారా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లోనూ మెరుగైన విద్యా వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసి, ప్రతి విద్యార్థికి సమానమైన విద్యా అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలల నిర్మాణంతో పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మౌలిక వసతుల పరంగా గణనీయమైన విస్తరణకు అవకాశం ఏర్పడనుంది. భవిష్యత్ తరాలకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించే దిశగా ఈ నిర్మాణ పనులు కీలకంగా నిలవనున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ,మాజీ ప్రజా ప్రతినిధులు రాజు,భాస్కర్ గౌడ్, అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్,టీజిఇడబ్ల్యూఐడిసి ఈఈ శ్రీనివాస్ రెడ్డి,ఎంఈఓ సుధాకర్,డిఈలు రాజు,వెంకటరమణ,ఏఈ వరుణ్ రెడ్డి, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190

వాస్తవం

# గంజాయి సేవిస్తున్న 8 మంది అరెస్ట్

**జీడిమెట్లలో పోలీసుల ప్రత్యేక చర్యలు**




**వాస్తవం ఆర్ సీ : కుత్బుల్లాపూర్**

మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందు కు జీడిమెట్ల పోలీసులు చేపడుతున్న చర్యల్లో భాగంగా గంజాయి సేవిస్తున్న 8 మంది ని అరెస్ట్ చేసి,వారిపై కేసులు నమోదు చేశా రు.విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసు లు చేపట్టిన తనిఖీల్లో గంజాయి సేవిస్తున్న 8 మందిని గుర్తించి అదుపులోకి తీసుకున్నా రు.అనంతరం వారిపై ఎన్‌డీపీఎస్ చట్టంలో ని సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు.గంజా యి విక్రయాలు, సరఫరా, అక్రమ రవాణా, కలిగి ఉండటం, సేవించడం వంటి కార్య కలాపాలకు పాల్పడుతున్న వారిపై నిఘా కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.డ్రగ్స్ సరఫరా చేసే వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.యు వత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,డ్రగ్స్ జోలికి వెళ్లి తమ భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని పోలీసులు సూచించారు.గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, సరఫరాకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసుల కు తెలియజేయాలని కోరారు.డ్రగ్స్‌కు నో చెప్పండి.. ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బా టలు వేయండి అని జీడిమెట్ల పోలీసులు ప్రజలకు సూచించారు.

## పట్టభద్రులు ఎం ఎల్ సి

# ఓటు నమోదు చేసుకోవాలి

**యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి**

**వాస్తవం : అడ్డగూడూరు**



డిగ్రీ పూర్తి చేసి మూడు సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్క పట్టభద్రుడు తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకం అని,ప్రతి పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.పట్టభద్రు లంద రూ ఖమ్మం,వరంగల్, నల్గొండ నియోజకవర్గ పట్టబద్రుల కాంగ్రెస్ పార్టీ శాసన మండలి అభ్యర్థిగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అనంతరం అడ్డగూడూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓటు ఆన్లైన్ పత్రాలను తహశీల్దార్ శేషగిరి రావుకు అందజేశారు.

## కరెంటు కోతలపై

# రోడ్డెక్కిన ధర్మారం రైతులు



**వాస్తవం : కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని ధర్మారం గ్రా మంలో వ్యవసాయానికి సరైన సమ యంలో విద్యుత్తు సరఫరా చేయడం లేదని, లోవోల్టే జీ సమస్యతో మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ బుధవారం మండ లంలోని ధర్మారం గ్రామ రైతులు రోడ్డెక్కా రు.కాలిపోయిన వ్యవసాయ బోరు మోటా ర్‌ను రోడ్డుకు అడ్డంగా ఉంచి, సిరిసిల్ల, నిమ్మపల్లి ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా నిరసన ప్రదేశానికి వచ్చిన విద్యుత్ అధికారులను రైతులు నిలదీసి కడిగి పారేశారు. పంటలు ఎండిపోతున్నా పట్టించుకో రా అంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధిం చి రోజు మార్చి రోజు కరెంటు ఇస్తుండడంతో పంటలు నిలువునా ఎండిపోతున్నా యని, లోవోల్టేజీ కారణంగా రోజుకో మోటారు కాలిపోయి తీవ్రంగా నష్టపోతున్నామ ని అధికారులపై మండిపడ్డారు. పైన సమస్య ఉంటే తమతో కలిసి రావాలని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడే తేల్చుకుంటామని హెచ్చరించారు. వెంటనే వ్యవసాయానికి నా ణ్యమైన కరెంటును అందించాలని డిమాండ్ చేశారు. పోలీసులు, సంబంధిత విద్యుత్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి, సమస్యను పరిష్కరిస్తామ ని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

# న్యూ కంజర్‌లో జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా పర్యటన



**వాస్తవం న్యూస్ లక్ష్మణ చందా**

నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలంలోని న్యూ కంజర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా బుధవారం పర్యటించారు. ఎల్ఆర్ యూపీ (భూ రికార్డుల నవీకరణ) సమయం లో తప్పుగా నమోదైన పట్టాలకు సంబంధిం చిన అంశాలపై ఆయన క్షేత్రస్థాయిలో విచా రణ జరిపారుగ్రామానికి చేరుకున్న కలెక్టర్ సంబంధిత భూ రికార్డులను పరిశీలించి, పట్టాల నమోదులో చోటుచేసుకున్న తప్పి దాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల తో మాట్లాడి వారి సమస్యలను స్వయం గా తెలుసుకున్నారు. భూ రికార్డుల విషయం లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయనే అంశంపై వివరాలు సేకరించారు.సంబంధిత రికార్డులను సమగ్రంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితుల ఆధారంగా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ డీఆర్వో రమేష్ రాథోడ్,ఆర్డీవోదేవిదాస్,మండల తహసీల్దార్ సరిత, రెవెన్యూ అధికారులు, న్యూ కంజర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగం పేరుతో రష్యాకు పంపి

# రష్యా ఆర్మీలో చేర్పించారంటూ ఫిర్యాదు

**ఏజెంట్‌పై కేసు నమోదు**

**భర్తను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని భార్య వేడుకోలు**

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

మంచి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రష్యాకు పంపిం చి, అక్కడ తన భర్తను అతని ఇష్టానికి విరుద్ధంగా రష్యా ఆర్మీలో చేర్పించి ఉక్రెయిన్ సరిహద్దు యుద్ధ ప్రాంతానికి పంపించారని ఆరోపిస్తూ ఓ మహిళ పోలీసులను ఆశ్ర యించగా ఈ ఘటనపై ఎల్లారె డ్డిపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఎల్లారెడ్డిపేట మం డలం నారాయణపూర్ గ్రామానికి చెందిన దోమటి రక్షిత భర్త కిషన్ ను ఏజెంట్ మోసం చే శారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం తన భర్త దోమటి కిషన్‌కు సరై న ఉపాధి అవకాశాలు లేకపోవడంతో సిరిసిల్ల పట్టణాని కి చెందిన ఆదిత్య మ్యాన్ పవర్ ఏజెంట్ ధర్నం శ్రీనివాస్ రష్యాలో మంచి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పినట్లు తెలిపిం ది.ఆయన మాటలు నమ్మిన తాము ఉద్యోగం కోసంరూ. 2,50,000 చెల్లించినట్లు పేర్కొంది.అనం తరం 2026 సెప్టెంబర్ 5న తన భర్త ఉద్యోగం కోసం రష్యా వెళ్లినట్లు రక్షిత తెలిపిం ది.అయితే అక్కడికి వెళ్లిన తర్వాత అసలు విషయం తెలిసిందని, ఉద్యోగం పేరుతో తన భర్తను మో సం చేసి రష్యా ఆర్మీలో చేర్పించారని ఆరోపించింది. తన కు ఇష్టం లేకుం డానే బలవంతంగా ఆర్మీలో చేర్చి ఉక్రె యిన్ సరిహద్దు యుద్ధ ప్రాంతానికి పంపించినట్లు తన భర్త ఫోన్ ద్వారా తెలిపాడని ఫిర్యాదులో పేర్కొంది.ఉద్యో గం పేరుతో మోసం చేసి తన భర్తను ప్రమాదకర పరి స్థితుల్లోకి నెట్టిన ఏజెంట్‌పై చట్టపరమైన చర్యలు తీసుకో వడంతో పాటు,యుద్ధ ప్రాంతంలో ఉన్న తన భర్తను సు రక్షితంగా స్వదేశానికి తీసుకురా వడానికి ప్రభుత్వం చ ర్యలు చేపట్టాలని రక్షిత పోలీసులను కోరింది.బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్. రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో ఏజెంట్ పాత్ర, నగదు చెల్లింపులు, రష్యాక ు పంపిన విధా నం తదితర అంశాలపై పోలీసులు



విచారణ చేపడుతున్నారు.

# ఓటర్ జాబితా సవరణలో తీవ్ర లోపాలు

**విచారణకు ఆదేశించిన సీఈవో**

**వాస్తవం : హైదరాబాద్**

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎస్ ఐ ఆర్ 2026 తీవ్ర లోపాలు నిర్లక్ష్యం చోటు చేసుకున్నాయని బుధవారం ప్రగతి సీల్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ ఖాదర్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన గురు వారం ఇచ్చిన అధికారిక ఫిర్యాదులు స్వీకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధి కారి కార్యాలయం తక్షణమే స్పందించి కీలక ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఫీల్డ్ స్థా యి ఎన్నికల సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొంటూ మెమో నెంబర్, 3253/ _ / @/ çr 2026 ను విడుదల చేసిందని, రాష్ట్రంలో పలుచోట్ల బూతు లెవల్ ఆఫీసర్లు బిఎల్‌ఓలు ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయడం పేర్ల సవరణలు సక్రమంగా చేయడం కీలకమైన ఓటర్ నోటీసులను నేరుగా పౌరులకు అందించడంలో పూర్తిగా విఫలమవుతు న్నారని ఎం ఏ ఖాదర్ ఆరోపించారు. ఇందుకు ఉదాహరణగా మహబూబ్ నగర్ జిల్లా లోని వార్డు నెంబర్ 2 హనుమాన్ పురాలో నియమితులైన బిఎల్‌ఓ పి, యశోద కీలక ఎన్నికల నోటీసులను పంపిణీ చేయకుండా విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. పార్టీ ఫిర్యాదులు సీరియస్ గా పరిగణించిన సీఈవో మహ బూబ్ నగర్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారులు వెంటనే అధికారికంగా చేపట్టి తీసుకున్న చర్లపై నివేదికను అత్యవసరంగా సమర్పించాలని ఆదేశించారు. ఓటర్ల జనన



OFFICE OF THE CHIEF ELECTORAL OFFICER TELANGANA
GENERAL ADMINISTRATION (ELECTIONS)DEPARTMENT
9th Floor, B.R.K.R Bhavan, Adarsh Nagar, Hyderabad – 63

emo.No.3253/Elecs.B/A3/2026, Dated:29.09.2026

Sub:- GA(Elections) Dept - SIR-2026 - Requested to enquiry into the negligence of BLO P.Yashoda, Mahabubnagar failed to serve or deliver Notice - Report called for - Regarding.

Ref:- Representation of Sri M A Khader, State President, Pragatisheel Samaj Party through email dt.21.09.2026.

>>><<<

A copy of the reference cited is sent herewith to the Collector and District ection Officer of Mahabubnagar District and he is requested to enquire into the atter and take necessary action, as per the instructions of Election Commission of dia, under intimation to the complainant and to this office immediately.

C.SUDHARSAN REDDY
CHIEF ELECTORAL OFFICER &
E.O. SECRETARY TO GOVERNMENT.

ie Collector and District Election Officer, Mahabubnagar (w.e)
opy to: Sri M A Khader, State President, Pragatisheel Samaj Party, H.No.6-3-102, Hanumanpura, Ward No.29, Mahabubnagar, Telangana.

// FORWARDED::BY ORDER //

SECTION OFFICER



ప్రగతిశీల్ సమాజ్ పార్టీ

ప్రక్రియ సజావుగా సాగి ఏ ఒక్క పౌరుడు ఓటు హక్కు కోల్పోకుండా చూడటం జిల్లా కలెక్టర్లు ఎన్నికల అధికారులు బిఎల్‌ఓ లందరి బాధ్యతనీ, ఎంఏ ఖాదర్ స్పష్టం చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బి ఎల్ ఓ రోజువారి పనితీరును వార్డు కౌన్సిలర్లు, స్థా నిక ప్రజాప్రతినిధులు సీనియర్ ఎన్నికల పరీక్షకులు కఠినంగా పర్యవేక్షించాలని వారి పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ప్రజల ఓటు హక్కులకు సంబంధించిన ఈ కీలక సమాచారాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ డిజిటల్ మీడియా విస్తృతంగా ప్రచారం చేసి పౌరుల ను అప్రమత్తం చేయాలని ప్రగతి సీల్ సమాజ్ పార్టీ విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు.

# హరిజన బస్తీపై ఎందుకీ నిర్లక్ష్యం

**కొత్త బస్తీలకు పోటాపోటీగా సీసీ రోడ్లు.**

**తాతల కాలం నుంచి ఉన్న బస్తీకి మాత్రం ఎదురుచూపులే!**

**వాస్తవం ఆర్ సీ:కుత్బుల్లాపూర్**

నాయకులు, అధికారులకు కనిపించని గాజులరామారం హరిజన బస్తీ ప్రజల ఇబ్బంది లుఒకవైపు కొత్తగా ఏర్పడుతున్న బస్తీలు, కాలనీల్లో రోడ్ల నిర్మాణాలకు నాయకులు, అధి కారులు పోటాపోటీగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తుంటే.. మరోవైపు దశాబ్దా లుగా నివసిస్తున్న గాజులరామారం హరిజన బస్తీ మాత్రం కనీస సీసీ రోడ్డుకు నోచుకో కపోవడం స్థానికులను ఆవేదనకు గురిచేస్తోంది.తాతల కాలం నుంచి ఈ ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలు నేటికీ సరైన రహదారి సౌకర్యం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షం పడితే రహదారులు బురదమయంగా మారడం, నిత్య రాకపో కలకు ఇబ్బందులు ఎదురుకావడం, వృద్ధులు, చిన్నారులు, మహిళలు తీవ్ర అవస్థలు పడటం సాధారణంగా మారిందని స్థానికులు చెబుతున్నారు.కొత్తగా ఏర్పడిన బస్తీల్లో రోడ్లు వేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు ముందుకు వస్తుండగా.. ఇక్కడి ప్రజ ల సమస్య మాత్రం ఎందుకు పరిష్కారం కావడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అభి వృద్ధి కార్యక్రమాలు కులం, వర్గం, ప్రాంతం అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి చేరా లని వారు కోరుతున్నారు.ఏళ్లుగా వినతులు.. అయినా పరిష్కారం ఎక్కడ?తమ బస్తీకి సీసీ రోడ్డు మంజూరు చేయాలని స్థానికులు పలుమార్లు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని వారు వాపోతున్నారు. ఎన్నికల సమయంలో హామీలు వినిపించినా.. ఎన్నికలు ముగిసిన తర్వాత తమ బస్తీ సమస్య మళ్లీ పక్కకు వెళ్లిపోతోందని స్థానికుల ఆవేదన."మా బస్తీ కూడా ఇదే నగరంలో ఉంది.. మాకు కనీస అవసరాలైన రోడు మా హక్కు... మాకు కూడా రోడ్డు అవసరమే" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఇది రోడ్డు సమస్య మాత్రమే కాదు.. సమాన అభివృ



ద్ధికి పరీక్షఒక ప్రాంతంలో కొత్త రోడ్లు వేయడం అభివృద్ధికి సూచిక అయితే, దశాబ్దాలు గా వెనుకబడిన ప్రాంతానికి మౌలిక సదుపాయాలు కల్పించడం మరింత ముఖ్యమైన బాధ్యత. గాజులరామారం హరిజన బస్తీ విషయంలోనూ అధికారులు క్షేత్రస్థాయిలో పరి శీలించి,వాస్తవ పరిస్థితులను గుర్తించి సీసీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసు కోవాలని స్థానికులు కోరుతున్నారు."నాయకులారా.. అధికారులారా.. మా బస్తీ వైపు కూడా ఒక్కసారి చూడండి. ప్రారంభోత్సవాల కోసం కాదు.. మా సమస్య పరిష్కారం కోసం రండి" అంటూ స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతి నిధులు, అధికారులు స్పందించి గాజులరామారం హరిజన బస్తీలో సీసీ రోడ్డు నిర్మాణా నికి చర్యలు తీసుకుంటారా? లేక ఈ బస్తీ ప్రజల ఎదురుచూపులు ఇలాగే కొనసాగు తాయా? అనేది వేచి చూడాలి.

# క్రీడలు యువతకు స్ఫూర్తిదాయకం

**క్రీడలు యువతకు స్ఫూర్తిదాయకం**

**ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి క్రీడలు ఎంతో అవసరం**

**బ్యాట్ పట్టి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఈగ మల్లేశం**

**వాస్తవం : వర్ధన్నపేట**

యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డీసీ తండా దుర్గ మ్మ గుడి ప్రాంగణంలో సేవాలాల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్న మెంట్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు తొలి మ్యాచ్‌లో కేశవపురం, ఎన్ఎస్ తండా జట్లకు టాస్ వేసిన ఈగ మల్లేశం.. అనంతరం స్వయంగా బ్యాట్ పట్టి బ్యాటిం గ్ చేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టో ర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టు దలతో ముందుకు సాగి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. యువతలో



అద్భుతమైన ప్రతిభ దాగి ఉందని, సరైన అవకాశాలు లభిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటగలరని అన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాకారులకు కల్పిస్తున్న ప్రత్యేక రిజర్వేషన్లను యువత సద్వినియోగం చేసుకుని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపు చ్చుకోవాలని సూచించారు. సేవాలాల్ యూత్ సభ్యులు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్స హించే ఉద్దేశంతో టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో కరిమిల్ల సంపత్‌రావు, జన్ను రాములు, ప్రభాకర్, రాము నాయక్, సంతోష్ నాయక్, రమేష్, నరేశ్‌తోపాటు యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తక్కువ కాలంలో అధిక దిగుబడి

# రైతులకు వరంగా నూజివీడు 'విజేత







**వాస్తవం : ములుగు**

ములుగు జిల్లా రైతులకు లాభసాటి సాగును అందించే లక్ష్యంతో నూజివీడు సీడ్స్ సం స్థ తన నూతన పత్తి హైబ్రిడ్ విజేత పై మెగా క్షేత్ర ప్రదర్శనను నిర్వహించారు. జెగ్గ న్నపేట గ్రామంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో విజేత పత్తి హైబ్రిడ్ ప్రత్యే కతలు, అధిక సాంద్రత సాగు పద్ధతి లో హెచ్డి పి ఎస్ దాని అనుకూలతపై రైతుల కు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ, విజేత హైబ్రిడ్ తక్కువ కాలంలో పంటను అందించడమే కాకుండా, అధిక దిగుబడి సామర్థ్యం కలిగి ఉండటం దీని ప్రధాన ప్రత్యేకత అన్నారు. రసం పీల్చే పురుగులను తట్టుకునే శక్తి, హెచ్ డి పి ఎస్ పద్ధతికి పూర్తి అనుకూలత ఉండటం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గి, లాభం పెరుగుతుందని వివరించారు. తక్కువ కాలంలో పంట పూర్తవ డం వల్ల వెంటనే తదుపరి పంట వేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.53 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో రైతుల నమ్మకాన్ని చూరగొన్న సంస్థగా నూజివీడు సీడ్స్ రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు, ఆధునిక సాగు మెళకువలను అందిస్తోందని పేర్కొన్నా రు.ఈ కార్యక్రమంలో నూజివీడు సీడ్స్ జోనల్ మేనేజర్ ప్రదీప్ రెడ్డి, జోనల్ సేల్స్ ఎనేబుల్మెంట్ మేనేజర్ భారత్ రెడ్డి, రీజినల్ మేనేజర్ మురళి మోహన్, టెరిటరీ లీడ్ వెంకటేశ్వర్లు పాల్గొని రైతుల సందేహాలను నివృత్తి చేశారు. స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించిన

# డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్)



**వాస్తవం : రామగిరి**

నిర్దేశించిన సమయంలో 4వ ప్యానెల్ లాంగ్ వాల్ పనులను పూర్తి చేయలని డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.వారు బుధవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొ లిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయడా నికి తీసుకొంటున్న చర్యలను వివరించారు.అనంతరం డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానిం గ్ మాట్లాడుతూ లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పూర్తి చేసినందుకు గాను అందులో భాగస్వాములు అయిన వారికి అభినందనలు తెలిపారు.4వ ప్యానెల్ తయా రీ పనుల పై చర్చించి,భద్రత పై పలు సలహాలు,సూచనలు ఇచ్చారు.భద్రతతో నిర్దేశిం చిన సమయంలో 4వ ప్యానెల్ పనులను పూర్తిచేసి,లాంగ్ వాల్ నుండి భద్రతతో కూ డిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహా లు,సూచనలు ఇచ్చారు.అలాగే వెన్సర్ కంపెనీ పనుల పురోగతి పై చర్చించారు. వారి తో పాటు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,కార్పొరే ట్ భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ కె.యాదయ్య, ఎస్వోటు జిఎం బండి సత్య నారాయణ,ఏరియా ప్రాజెక్ట్ ఇంజినీర్ దూప్ సింగ్,ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధ న్,ప్రాజెక్ట్ ఇంజినీర్ బాలరాజు,మేనేజర్ పెంచలయ్య,వెన్సర్ కంపెనీ అధికారులు రాజ న్న,చక్రవర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వంద శాతం పూరైన ప్రత్యేక ఓటరు సమగ్ర ప్రక్రియ



**తుది ఓటర్ల జాబితా ప్రచురణకు సర్వం సిద్ధం**

**వేములవాడ ఆర్ డీఓ కెఎస్ బి కుమారి**

**వాస్తవం: వేములవాడ**

వేములవాడ నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియ వంద శా తం పూర్తయిందని, తుది జాబితా ప్రచురణకు సిద్ధమైందని వేములవాడ రెవెన్యూ డివి జన్ అధికారి కెఎస్ బి కుమారి ప్రకటించారు. రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాల యంలో బుధవారం సాయంత్రం ఆర్ డి ఓ కెఎస్ బి కుమారి అధ్యక్షతన ప్రత్యేక స మావేశం నిర్వహించారు."సర్" ప్రక్రియ సంపూర్ణ విజయవంతానికి సహకరించిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు, బిఎల్ఏ,బిఎల్ ఓ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఓటు సవరణ క్లెయిములు, అభ్యంతరాల స్వీకరణ గడువు బుధవారం ఉందని, వచ్చిన క్లెయిములు, అభ్యంతరాల ప్రాసెస్ చేయు నవంబర్ 5 చివరి రోజు అని ప్రకటించా రు.ఓటర్ల తుది జాబితా నవంబర్ 9 న అధికారికంగా ప్రచురించబడునని, నూతన ఓటు నమోదుకు 6,7,8 ఫామ్ లతో ప్రక్రియ నిరంతరం కొనసాగుందని తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలోని మొత్తం ఓటర్లు 2,29,132 గాను 2,02,323 మం ది అర్హులుగా తేలారని, మిగతా 26,809 మంది ఓటర్లలో డబుల్ ఓటర్లు, చనిపోయి నవారు, షిఫ్టెడ్ ఓటర్లు తదితరులు అనర్హులు ఉన్నారని ఆర్ డి ఓ కెఎస్ బి.కుమారి వెల్లడించారు.ఈ సమావేశంలో అఖిలపక్ష నేతలు పొలాస నరేందర్, మైలారం రాము, కడారి రాములు, చింతలకోటి రామస్వామి గౌడ్,ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ శ్రావ ణ్, తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి శ్రీ భద్రకాళీ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



వాస్తవం : రామగిరి

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీ సమీపంలోని సింగరేణి ఆర్జీ3 ఓసీ1 ఫేస్2 ఆవరణలో గల తెలంగాణలోనే రెండవ భద్రకాళీ ఆలయమైన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ మేరకు అక్టోబర్ 11వ తేదీ నుండి 21వ తేదీ వరకు మొత్తం 11 రోజుల పాటు ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల విజయసారథి పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ 11రోజుల ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారికి వివిధ రూపాలలో విశేష అలంకరణలు,వైభవంగా అభిషేకాలు,కుంకుమార్చనలు,నిత్య పూజలు నిర్వహించనున్నారు. వీటితో పాటు ఆలయ ఆవరణలో చండీ హోమం,లలితా సహస్రనామ పారాయణలు శాస్త్రోక్తంగా జరుగుతాయని,అలాగే ఆలయ ప్రాంగణంలోని నాగదేవత మంటపాల వద్ద కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ప్రధాన అర్చకులు పేర్కొన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకుల సహకారంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ శరన్నవరాత్రి వేడుకలకు విచ్చేసే భక్తులందరికీ నిత్యం ప్రసాద వితరణ కార్యక్రమం కూడా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కావున పరిసర ప్రాంతాల నుండే కాక రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి,ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొని శ్రీ భద్రకాళీ అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ సముద్రాల విజయసారథి భక్తులకు పిలుపునిచ్చారు.

# భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి ఎం.ఏ. లతీఫ్‌కు మద్దతు

వాస్తవం : నిర్మల్ ప్రతినిధి



రానున్న రోజుల్లో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఖాళీ కానున్న నేపథ్యంలో, భైంసా పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ లాల్ మియా ఒక ప్రకటనలో స్పందించారు. రానున్న చైర్మన్‌గా భైంసా పట్టణానికి చెందిన యువ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మంచిర్యాల జిల్లా మైనారిటీ డిపార్ట్‌మెంట్ అబ్జర్వర్ ఎం.ఏ. లతీఫ్కు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. సయ్యద్ లాల్ మియా మాట్లాడు తూ, ఎం.ఏ. లతీఫ్ ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషి చే స్తూ సేవలందిస్తున్నారని తెలిపారు. పార్టీ కష్టకాలంలోనూ, క్లిష్ట పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ పార్టీని వీడకుండా పార్టీతో నిబద్ధతతో నిలిచారని పేర్కొన్నారు. భైంసా పట్టణంతో పాటు ముధోల్నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ఎం.ఏ. లతీఫ్ నిరం తరం ప్రజల మధ్య ఉంటూ పనిచేస్తున్నారని తెలిపారు. ఇలాంటి నిబద్ధత కలిగిన పార్టీ కార్యకర్తలకు తగిన బాధ్యతలు అప్పగించడం అని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నిక లను దృష్టిలో ఉంచుకుని ఎం.ఏ. లతీఫ్ సానుకూలంగా పరిశీలించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి సయ్యద్ లాల్ మియా విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమ యంలో అనేక మంది నాయకులు రావడం,వెళ్లడం జరుగుతుందని, అయితే ముధోల్ నియోజకవర్గంలో ఎం.ఏ. లతీఫ్ కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాదిలా పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పార్టీ దీర్ఘకాలిక బలోపేతం,కార్యకర్తల ఉత్సాహం,రానున్న ఎన్నికల ను దృష్టిలో ఉంచుకుని ఎం.ఏ. లతీఫ్ వంటి సీనియర్, నిబద్ధత కలిగిన, ప్రజల మధ్య ఉండే నాయకుడికి భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజాభిప్రాయం, పార్టీ కార్యకర్తల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుని ఎం.ఏ.లతీఫ్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని సయ్యద్ లాల్ మియా ఆశాభావం వ్యక్తం చేశారు. లేనిపక్షంలో నియోజకవర్గంలో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను వ్యక్తం చేస్తామని తెలిపారు.

# సదరం సదస్సుల్లో నిర్లక్ష్యం

### అంతులేని ఎదురుచూపులు, తీరని ఇబ్బందులు
### సరైన పరీక్షలు లేక'ఫెయిల్'.. సరెండర్ చేసినా
### పునఃపరీక్షకు నోచుకోని దివ్యాంగులు

వాస్తవం : నిర్మల్ ప్రతినిధి




నిర్మల్: నిర్మల్ జిల్లాలో సదరం సర్టిఫికెట్లకు సంబంధించిన సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని దివ్యాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కొంతమందికి తాత్కాలిక సదరం సర్టిఫికెట్లు జారీ చేయగా,మరికొంతమంది అర్హతలు ఉన్నప్పటికీ సరైన వైద్య పరీక్షలు నిర్వహించకుండానే 'ఫెయిల్' చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరం ధ్రువీకరణలో వైకల్యం తీవ్రత, శారీరక పరిస్థితి,సంబంధిత వైద్య ప్రమాణాలను సక్రమంగా పరిశీలించి అర్హత మేరకు శాతం నిర్ణయించాల్సి ఉంటుంది. అయితే కొంతమంది దివ్యాంగులకు తగిన పరీక్షలు నిర్వహించకుండానే తక్కువ శాతం లేదా'ఫెయిల్ గా నమోదు చేయడంతో వారు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని బాధితులు చెబుతున్నారు. గతంలో జారీ చేసిన సదరం ఫలితాల్లో వైకల్యం పెరిగిందని భావించిన వారు లేదా తమ వైద్య పరిస్థితికి అనుగుణంగా పునఃపరిశీలన అవసరమని భావించిన వారికి సరెండర్ చేసుకునే అవకాశం మీ సేవా వ్యవస్థలో అందుబాటులో ఉంది. దీంతో పలువురు దివ్యాంగులు గతంలో వచ్చిన ఫెయిల్/ తక్కువ శాతం సదరం ఫలితాలను సరెండర్ చేసి, తిరిగి వైద్య పరీక్షలకు అవకాశం వస్తుందని ఆశతో దరఖాస్తు చేసుకున్నారు. అయితే సరెండర్ అనంతరం సంబంధిత వైద్య అధికారులు త్వరితగతిన పరిశీలించి, అవసరమైన పునఃపరీక్ష లేదా తదుపరి సదరం క్యాంపు ప్రక్రియకు అనుసంధానం చేయాల్సి ఉన్నప్పటికీ నిర్మల్ జిల్లాలో ఈ ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోందని దివ్యాంగులు ఆరోపిస్తున్నారు. కొత్త ఆపరేటర్‌తో మరింత గందరగోళం. ఇటీవల నిర్మల్‌లో సదరం/సంబంధిత ఆన్‌లైన్ ప్రక్రియను నిర్వహించే కొత్త ఆపరేటర్ రావడంతో, వ్యవస్థపై పూర్తి అవగాహన లేకపోవడం వల్ల దివ్యాంగులు మరింత ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపణలు ఉన్నాయి. సరెండర్ చేసిన దరఖాస్తుల స్థితి, తదుపరి క్యాంపు వివరాలు, పునఃపరీక్ష ప్రక్రియపై స్పష్టమైన సమాచారం అందకపోవడంతో బాధితులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. పెన్షన్ దరఖాస్తుల సమయంలో సమస్య మరింత తీవ్రం. గత నాలుగు సంవత్సరాలుగా పెన్షన్ దరఖాస్తులకు సంబంధించిన అవకాశాలు లేకపోవడంతో చాలామంది దివ్యాంగులు ఎదురుచూశారు. ఇటీవల పెన్షన్ దరఖాస్తులకు అవకాశం రావడంతో, అర్హత ఉన్నప్పటికీ గతంలో సదరం ఫలితాల్లో సమస్యలు ఎదుర్కొన్న పలువురు దివ్యాంగులు తమ సమస్య పరిష్కారమవుతుందనే ఆశతో సదరం సరెండర్ చేసుకుని పునఃపరీక్ష కోసం ముందుకు వచ్చారు. అయితే పెన్షన్ దరఖాస్తుల గడువు సమీపిస్తున్న సమయంలో సదరం ప్రక్రియలో జాప్యం జరగడంతో అర్హులైన దివ్యాంగులు పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోలేని పరిస్థితి ఏర్పడుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలపై నిర్మల్ జిల్లా స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇసాఖ్ అలీ పలుమార్లు ప్రజా ఫిర్యాదు విభాగంలో ఫిర్యాదులు చేసినప్పటికీ, సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని తెలిపారు. సదరం సర్టిఫికెట్ల సమస్య కేవలం ఒక ఆన్‌లైన్ సమస్య కాదని, దాని ప్రభావం నేరుగా దివ్యాంగుల పెన్షన్, సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు మరియు ఇతర ప్రభుత్వ ప్రయోజనాలపై పడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకంగా సదరం పరిష్కార శిబిరం ఏర్పాటు చేయాలి. సదరం సమస్యలతో ఉన్న దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా సదరం గ్రీవెన్స్/పరిష్కార శిబిరం. నిర్వహించాలని దివ్యాంగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. సరెండర్ చేసిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించి, అర్హులైన వారికి వీలైనంత త్వరగా పునఃపరీక్షకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. అలాగే గతంలో 'ఫెయిల్' అయిన కేసుల్లో వైద్య పరిస్థితిని పూర్తిగా పరిశీలించి, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని, తాత్కాలిక సదరం సర్టిఫికెట్ల సమస్యలను కూడా పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. సదరం ప్రక్రియలో జాప్యం కారణంగా ఒక్క అర్హుడైన దివ్యాంగుడు కూడా పెన్షన్ లేదా ఇతర ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలను కోల్పోకుండా జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఇసాఖ్ అలీ కోరారు.

# ప్రజలకు భద్రతాభావం నేరస్తులకు భయం

### మైనర్లకు వాహనాలు ఇస్తే
### తల్లిదండ్రులు కూడా శిక్షార్హులు
### సీఐ సీతయ్య

వాస్తవం : రాజేంద్రనగర్



ప్రజలకు భద్రతాభావం కల్పించి శిక్షల ద్వారా నేరస్తులకు భయం పుట్టించడమే మా ముఖ్య ఉద్దేశ్యమని అత్తాపూర్ సిఐ ఎ. సీతయ్య అన్నారు. పబ్లిక్ రోడ్లపై అత్యంత ప్రమాదకరమైన రీతిలో బైక్ స్టంట్ లు చేస్తూ వికృతి చేష్టలు చేస్తున్న ఆకతాయిలను అత్తాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సీఐ తెలుపుతూ... ఈనెల ఆరవ తేదీన రాత్రి అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 257 సమీపంలో ముగ్గురు యువకులు బైక్ లపై వికృత చేష్టలతో రెచ్చిపోయారు. రోడ్డుపై స్టంట్ లు చేస్తూ వాహనదారులకు భయాందోళనలకు గురి చేశారు. నంబర్ ప్లేట్లు లేని మూడు హోండా డియో బైక్లపై ప్రమాదకర స్టంట్ లు చేశారు. అంతేకాకుండా ఈ వీడియోలను సోషల్ మీడియాలో, ఇంస్టాగ్రామ్ లో కూడా పోస్ట్ చేశారు. పెట్రోలింగ్ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల ఆధారంగా నేరానికి పాల్పడిన ముగ్గురు కాచిగూడ, యాకుత్ పురా కు చెందిన మహమ్మద్ మోహినుద్దీన్ (24), మొహమ్మద్ రిజ్వాన్ (21), తోహీద్ (19) గా గుర్తించి అరెస్ట్ చేశారు. వీరిపై బిఎన్ఎస్, మోటార్ వాహనాల చట్టం కింద కేసులు నమోదు చేశారు. తల్లిదండ్రులు పిల్లల కదలికలపై నిఘా పెట్టాలని సిఐ తెలిపారు. సోషల్ మీడియాలో వ్యూస్ కోసం ప్రమాదకరమైన స్టంట్ లు చేసి కష్టాలు కొని తెచ్చుకోవద్దని తల్లిదండ్రులకు, యువతకు సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు కూడా శిక్షార్హులేనని పేర్కొన్నారు. నంబర్ ప్లేట్లు తొలగించి, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ప్రజల భద్రతకు భంగం కలిగించే వారిని వీక్షించబోమని కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.




